534 మందికి ఉచిత దంత వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామలో అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 534 మంది విద్యార్థులకు గురువారం ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ద్రాక్షారామ భీమేశ్వర దంతవైద్యశాల వైద్యులు క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం, దంతాల సంరక్షణకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. 40 మంది విద్యార్థులకు దంత సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. వారందరికీ ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎన్‌వి.నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ శంకర్, సూపరింటెండెంట్ బి.రాజశేఖర్, గురుకుల పాఠశాల వైద్యులుఎం.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు

ముంపులోనే వరిచేలు

- మిచౌంగ్‌తో జిల్లాలో వరిపంట తీవ్ర నష్టం
- ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్న రైతులు
- నీటమునిగిన చేలను, తడిచిన ధాన్యం రాశులను పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు

మామిడికుదురులో నీటిలో నానుతున్న వరి చేలు

ప్రజాశక్తి-యంత్రాంగం

మిచౌంగ్ తుపాను జిల్లా మీద తీవ్రప్రభావాన్నే చూపింది. తుపాను కారణంగా జిల్లాలో పంటలు అతలాకుతలమయ్యాయి. దీంతో రైతులకు తీవ్ర నష్టాన్ని చవిచూశారు. తుపానుకు నేలకూలిన విద్యుత్ స్తంభాలను అధికారులు పునరుద్ధరిస్తున్నారు. ముంపులో ఉన్న వరిచేల్లో, కాలనీల్లో, లోతట్టు ప్రాంతాల్లో చేరిన నీటి తొలగించేందుకు చర్యలు చేపట్టారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పలుప్రాంతాల్లో పర్యటించి నష్టపోయిన పంటలను పరిశీలించారు.

అమలాపురం : తుపాను ప్రభావంతో స్థానిక పట్టణ పరిధిలో పలుచోట్ల లాకులు వద్ద పేరుకు పోయిన గుర్రపు డెక్క, తూడు వెంటనే తొలగించాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పురపాలక సంఘ, డ్రైనేజీ అధికారులను ఆదేశించారు. గురువారం డంపింగ్ యార్డ్ వద్ద, బస్టాండ్ వద్ద వంతెనలలో పేరుకుపోయిన తూడును, పూడికను అదేవిధంగా ఈదరపల్లి -నడిపూడి మార్గంలోని కుమ్మరి కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను మంత్రి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

అమలాపురం : అల్లవరం మండలం జనసేన పార్టీ నాయకులు పోలిశెట్టి బాబులు, కంకిపాటి గోపి ల ఆధ్వర్యంలో గుడాల గ్రామంలో పంటలు నీటమునిగిన రైతులను అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి డి ఎం ఆర్ శేఖర్‌కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నరు.

ఆత్రేయపురం మండలం పాటిచెరువులో ధాన్యం ఆరబోస్తున్న దృశ్యం

అమలాపురం మండలం నడిపూడిలో రైతులతో మాట్లాడుతున్న ఎంఎల్‌సి సూర్యనారాయణ

పాడైన పంటను కొనుగోలు చేస్తాం

మామిడికుదురు : తుపాన్ వర్షలు వల్ల నీట మునిగి పాడయిన పంటను కొనుగోలు చేసి ఆదుకుంటామని కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. పాశర్లపూడి లంక -లూటుకుర్రుల్లో ఆయన గురువారం పరిశీలించారు. గుర్రపుడెక్క, తూడు మూసుకుపోవడంతో ముంపునీరు సక్రమంగా దిగటం లేదని జెడ్‌పిటిసి సభ్యుడు కశిరెడ్డి అంజిబాబు కలెక్టర్‌కు వివరించారు.

తడిసిన ధాన్యం పరిశీలన

మండపేట : మండలంలోని పాలతోడు గ్రామంలో తడిచిన వరి ధాన్యాన్ని ఎంపిపి ఉండమట్ల వాసు గురువారం ఆయన పరిశీలించారు.

మొలకెత్తుతోన్న ధాన్యం

రామచంద్రపురం : భారీ వర్షాలకు తొలకరి వరి ధాన్యం మొలకెత్తుతోంది. సుమారు 550 ఎకరాల్లో పంట నీటిమునగగా, మరో 1150 ఎకరాల్లో వరి కోతలు పూర్తి కావాల్సి ఉంది. దీంతోపాటు 2,800 మెట్రిక్ టన్నులు ధాన్యం ముంపున గురైందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. మొలకలు ఎత్తకుండా ధాన్యానికి ఉప్పు, ఊక కలిపి చల్లుకోవాలని వ్యవసాయ అధికారులు తెలియజేశారు.

అమలాపురం మండలంలో..

అమలాపురం రూరల్ : మిచౌంగ్ తుపాను కారణంగా కురిసిన వర్షాలకు అమలాపురం మండలం నడిపూడి,పాలగుమ్మి ప్రాంతాలలో దెబ్బతిన్న వరిచేలను నడిపూడి గ్రామ సర్పంచ్ చెల్లిబోయిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ఎంఎల్‌సి కుడిపూడి సూర్యనారాయణ రావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంఎల్‌సి మాట్లాడుతూ వరి చేలల్లో నీరు దిగక పోవటానికి కారణం డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా ఉండకపోవటమేనని, ఒఎన్‌జిసి వంటి సంస్థల వల్ల ఈ పరిస్థితి వచ్చిందని అన్నారు. రైతులకు ఒఎన్‌జిసి, గెయిల్ సంస్థలు నష్టపరిహారం తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారులు సేకరించిన పంట నష్టం వివరాలను జిల్లా కలెక్టర్ కు తెలియజేయడం జరుగుతుందని అన్నారు..ఆయన వెంట ఎంపిపి కుడిపూడి భాగ్యలక్ష్మి, ప్రత్యేక మండల అధికారి జ్యోతిలక్ష్మి, ఎంపిడిఒ జె.వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి కె ధర్మ ప్రసాద తదితరులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలుచేయాలి

అయినవిల్లి : అయినవిల్లి, నేదునూరు ,నల్లచెరువు గ్రామాలలో పంటపొలాలను, అధ్వానంగా ఉన్న డ్రైన్లను టిడిపి అమలాపురం పార్లమెంట్ ఇంచార్జ్ గంటి హరీష్ మాధుర్ పరిశీలించారు ఆయన స్థానిక రైతులతో మాట్లాడారు.రైతుల ఫిర్యాదు మేరకు వారి సమస్య పరిష్కారం కోసం స్థానిక రెవెన్యూ అధికారులతో ఫోన్లో మాట్లాడారు.

ఆత్రేయపురం మండలంలో..

ఆత్రేయపురం :తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు రైతులను నిండా ముంచాయి. పంట పొలాలు నేలనంటి మొలకెత్తడంతో పాటు ధాన్యపు రాశులు నీటిలో నానుతున్నాయి. గురువారం వాతావరణం కాస్త తెలిపి ఇవ్వడంతో రైతులు తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్నారు. మండలంలోని 17 గ్రామాల పంట పొలాల్లో సుమారు 13 ఎకరాల వరకు పంట నష్టం వాటిల్లింది. వ్యవసాయ అధికారి పట్టవి రామయ్య ముంపు బారిన పడిన వరి పంటను పరిశీలించారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఉప్పలగుప్తం : తుపాను వల్ల వరిచేలు నారుమడులు మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం తక్షణం రైతుల నాదుకోవాలని తెలుగు రైతు విభాగం మండల అధ్యక్షుడు పెమ్మిరెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో నాయకులు కోరారు.పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రాలను నాయకులు గురువారం తహశీల్దార్ వ్యవసాయశాఖ కార్యాలయాల్లో అందజేశారు.

సమస్యలు విన్నవించిన నాయకులు

అంబాజీపేట : మిచౌంగ్ తుపాను వల్ల నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని పి.గన్నవరం నియోజకవర్గం మెన్ కమిటీ గంటి హరీష్ మాధూర్, నామన రాంబాబు, జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త మద్దా చంటిబాబు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పసుపల్లి లో గురువారం నీటలో నానుతున్న వరిచేలను నియోజకవర్గ అబ్జర్వర్ షేక్ సుభాన్ తో కలది పరిశీలించారు. అనంతరం తహశీల్దార్ మంగాతాయారు ను కలసి రైతుల ఇబ్బందులు, సమస్యలను వివరించారు. కార్యక్రమంలో టిడిపి,జనసేన రాష్ట్ర, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

నానుతున్న ధాన్యం రాశులు

కపిలేశ్వరపురం : భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల పరిధిలో ఉన్న ధాన్యం రాశులు గురువారం వర్షం నీటిలో నానాతున్నాయి. వ్యవసాయ అధికారి రమేష్ కుమార్ తడిసిన ధాన్యాన్ని పరిశీలించి మొలకలు రాకుండా, రంగు మారకుండా ఉండేందుకు రైతులకు పలు సూచనలు చేశారు.

అంబాజీపేట మండలం పసుపల్లిలో పొలాలు పరిశీలన పరిశీలిస్తున్న టిడిపి, జనసేన శ్రేణులు

ఎకరానికి రూ.30వేల నష్ట పరిహారం ఇవ్వాలి

సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు డిమాండ్

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

మిచౌంగ్ తుపాను ధాటికి చేతికి అందివచ్చిన పంటను కోల్పోయిన కౌలురైతులు, పేదరైతులకు ఎకరాకు రూ.30వేల నష్ట పరిహారం ఇవ్వాలని సిపిఎం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి, తాండవపల్లి గ్రామాల్లో తుపాను కారణంగా తడిచిన ధాన్యాన్ని రైతుల కళ్లాల్లో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో శ్రమించి, అప్పులు తెచ్చి పంటలు పండిస్తున్న కౌలురైతులు ఒక్కసారిగా తుపాను తీవ్రంగా నష్టపోయారన్నారు. ఎకరాకు రూ.30వేలు పెట్టుబడి పెట్టామని కౌలు కలుపుకుని రూ.40వేలు పైబడి అవుతుందని, చేతికి అందొచ్చిన పంట దెబ్బతినటంతో నీట మునిగిన వరి వెంటనే మొలక వచ్చిందని కౌలురైతులు ఆందోళన వ్యక్తం చేశారన్నారు. కొంతమేర పంట కోశామని ఆ ధాన్యం మొత్తం తుపాను కారణంగా తడిచి దాన్యం మెలకలు వచ్చాయని కౌలురైతులు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. తక్షణం కౌలురైతుల పేరున పంటనష్టం నమోదు చేసి ఎకరాకు రూ.30వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సుమారు లక్షా అరవైవేల ఎకరాల సాగు చేస్తుండగా 50 శాతం మాత్రమే మాసూళ్లు జరిగాయన్నారు. మిగిలిన 50 శాతం పంట తుపాను కారణంగా రైతులు నష్ఠ పోయారని అన్నారు. మిచౌంగ్ తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు పంటనష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. తేమ శాతం చూడకుండా దాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. రైతుల కళ్లాల నుంచి మిల్లులకు ధాన్యాన్ని తరలించే ఏర్పాటు ప్రభత్వం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌలు రైతులు రామకష్ట, లంక సత్యనారాయణ, కుటుంబరావు, ఎం.శ్రీను, పి.ప్రసాద్, కష్ణ తదుతరులు పాల్గొన్నారు.

అమలాపురం మండలంలో తడిచిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న కారెం వెంకటేశ్వరరావు

నేత్ర వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న పురుషోత్తం, ఆశీర్వాదం

ఏడిద గ్రామాభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి-మండపేట

ఏడిద గ్రామాభివృద్ధే తన లక్ష్యమని నామాల పురుషోత్తం అన్నారు. గురువారం ఏడిద గ్రామంలో పురుషోత్తం తల్లిదండ్రులు నామాల వీర్రాజు సీతారత్నంల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ప్రాథమిక కంటి వైద్య శిబిరాన్ని నామాల పురుషోత్తమ్ దంపతులు సర్పంచ్ బూరిగ ఆశీర్వాదంతో కలిసి ప్రారంభించారు. ఆశీర్వాదం మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి పురుషోత్తం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇప్పటికే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సౌకర్యాల కల్పనతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కొరకు లైబ్రరీ ఏర్పాటు చేశారన్నారు. సోమవారం నుంచి శనివారం వరకూ పనిచేసే కంటి వైద్య శిబిరంలో వైద్య సేవలో సద్విని చేసుకోవాలన్నారు. అనంతరం ఎల్‌వి ప్రసాద్ సంస్థ అధినేత నిరంజన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పురుషోత్తం సహకారంతో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేసామన్నారు.కార్యక్రమంలో వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరరావు, నామాల వాసుదేవరా, వార్డ్ మెంబర్ చిలుకూరి బుజ్జి, తహశీల్దార్ టిఆర్.రాజేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



మున్సిపల్ ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతులు కల్పించాలి

అమలాపురంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల నిరసన

యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి సుబ్బారావు

ప్రజాశక్తి-అమలాపురం

మున్సిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు, ఉద్యోగన్నతులు కల్పించాలని, ఉన్నత పాఠశాలలోని అన్ని పోస్టులను అప్ గ్రేట్ చేయాలని, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బారావు డిమాండ్ చేశారు. రాష్ట్ర సంఘం పిలుపుమేరకు అమలాపురం ఎంఆర్‌సి వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. యుటిఎఫ్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎస్.జ్యోతి బసు మాట్లాడుతూ 2022 జూన్లో మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీసులు మున్సిపల్ యాజమాన్యం నుంచి పాఠశాల విద్యాశాఖ పరిరక్షణలోకి వచ్చాయని పేర్కొన్నారు. యుటిఎఫ్ చేసినటువంటి ప్రత్యేక కషి వల్ల క్యాడర్ సంఖ్య సమస్యలు పరిష్కారం అయ్యాయని పేర్కొన్నారు. నిరంతర ప్రాతినిధ్యాలతో మున్సిపల్ ప్రధానోపాధ్యాయులకు డిడిఒ అధికారాలు, జీతాలు, మ్యాపింగ్ సమస్యలు పరిష్కరించామని తెలిపారు. అయినప్పటికీ మౌలికమైన సమస్యలు కొన్ని ఇప్పటికీ పరిష్కారం కాలేదని తెలియజేసారు. జిల్లా కార్యదర్శి రమణ మాట్లాడుతూ ప్రభుత్వ, పంచాయతీరాజ్ పాఠశాలల మాదిరిగా మున్సిపల్ టీచర్ల పోస్టులను కూడా సబ్జెక్టు టీచర్లుగా అప్డేట్ చేసి ప్రమోషన్లు కల్పించాల్సి ఉన్నప్పటికీ మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో ఎస్‌జిటిలుగా కొనసాగుతున్నారని తెలిపారు. మున్సిపల్ పాఠశాలల్లో పిల్లల సంఖ్య గణనీయంగా పెరిగినందున సబ్జెక్టు టీచర్ల కొరత తగ్గించడానికి వెంటనే అప్ గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చంద్రకళ మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు సంబంధిత డిడిఒల ద్వారా పంపుకునే ఏర్పాటు తక్షణమే చేపట్టాలని, పిఎఫ్ సౌకర్యం వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు పెంకె వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు బేతినిడి శ్రీనివాస రావు, వెంకటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, శిరోమణి, పరమేశ్వర రావు, నారాయణ, .శ్రీనివాస్ అమలాపురం టౌన్ కార్యకర్తలతో పాటు, అల్లవరం, అయినవిల్లి,అమలాపురం రూరల్, ఉప్పలగుప్తం, అంబాజీపేట, మామిడికుదురు మండలాల నుండి కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి డిమాండ్

మండపేట మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డివి. రాఘవులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద రాష్ట్ర కౌన్సిలర్ కె.గోపాలకష్ణారెడ్డి అధ్యక్షతన మున్సిపల్ ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉన్నత పాఠశాలలో పోస్టులను అప్గ్రేడ్ చేయడంతో పాటు పిఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. మెడికల్ బిల్లులు, రీ యింబర్స్మెంట్ బిల్లులు కొత్త డిడిఓల ద్వారా దరఖాస్తు చేసుకునే సౌకర్యం కల్పించాలన్నారు. అన్ని పాఠశాలల్లో బోధనేతర సిబ్బంది నియమించాలన్నారు. కరెంటు బిల్లులు, భవనాల అద్దెలు చెల్లించాలని కోరారు. అనంతరం ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, మండల విద్యాశాఖాధికారి నాయుడు రామచంద్రరావులకు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు పి.సురేంద్ర కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్ జి.రాజు, జిల్లా మండపేట పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఆర్‌సి.రెడ్డి, ఎం.శ్రీనివాస్, మండపేట రూరల్ అధ్యక్షులు ఎమ్ త్రినాథ్, జి సుధాకర్, జి.లత తదితర పాల్గొన్నారు.

మండపేటలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

కుల గణనపై అవగాహన

ప్రజాశక్తి-మండపేట

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కుల గణనపై అవగాహన కార్యక్రమం మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఎంపిపి ఉండమట్ల వాసు, మండపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సిరిపురపు శ్రీనివాస్, ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరరావులు మాట్లాడుతూ కులగణన కోసం అధికారులు, సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి స్వయంగా పరిశీలించి పక్కాగా సర్వే చేయాలన్నారు. వాలంటీర్లు సిఫ్ఎంఎస్ ఐడీ ద్వారా ఆయా సమాచారం సేకరించాలని సూచించారు.ఈ సందర్భంగా కులగణన వివరాల నమోదుపై అవగాహన కల్పించారు. కులగణన యాప్‌లో 13 కాలమ్స్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఒ.రామకృష్ణ, పరిపాలన అధికారి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, ఎంపిటిసి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి సహకరించాలి: ఎంపిపి

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మండలాభివృద్ధికి అధికారుల, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎంపిపి మోర్త రాణి మిరియం జ్యోతి అన్నారు. ప్రతి మూడు నెలలకో సారి నిర్వహించే మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం మండల పరిషత్ సమావేశపు హాలులో ఎంపిపి అధ్యక్షతన జరిగింది. సూపరింటెండెట్ లక్ష్మీరెడ్డి 2023-24సవరించిన బడ్జెట్,2 024-25అంచనావేసి బడ్జెట్ ను చదివి వినిపించారు. అనంతరం ఎంపిడిఒ టి.చైతన్య కళ్యాణ్ జైభరత్‌రాజు పర్యవేక్షణలో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా జెడ్‌పిటిసి. సభ్యులు ముదునూరి సతీష్ రాజు హాజరైనారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ఆయా శాఖ అభివృద్ధిపై వివరించారు. అయితే పలువురు సభ్యులు అధికారులను ప్రశ్నిస్తుంటే, జి.మూలపొలం సర్పంచ్ భర్త మందపాటి బైరవస్వామి మంచి నీటి సమస్య కోసం ఆయా శాఖ అధికారిని ప్రశ్నించారు. ఎంపిడిఒ చైతన్య కలుగజేసుకొని ఈ సమావేశంలో సభ్యులు తప్ప మిగతావారు ఎవరూ కూడ ఉండకూడదని అన్నారు. దీంతో అక్కడ ఉన్న సభ్యుల భర్తలు సమావేశం హాలు నుంచి బయటకు వచ్చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి పిన్నమరాజు సత్యనారాయణరాజు, సర్పంచ్‌ల మండల సమాఖ్య అధ్యక్షులు దంతులూరి రాఘవరాజు, సొసైటీ ఛైర్‌పర్సన్ విత్తనాల శ్రీనివాసరావు, ఏలూరి ఆదినారాయణ, కడియం తమ్మయ్య, కాశిలింక నరసింహమూర్తి, బీర సత్యకుమారి, సఖిలే పద్మ,వరసాల విజయ చాముండేశ్వరి, వనచర్ల వెంకటేశ్వరరావు, తహశీల్దార్ ఝాన్సీ లక్ష్మి కుమారి, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పారదర్శక ఓటరు జాబితాను రూపొందించాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనలో ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యువరాజ్ ఐఎఎస్ అన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల్లోని గురువారం 14వ నెం.పోలింగ్ స్టేషన్ బూత్ లో ఓటు నమోదు ప్రక్రియలో భాగంగా కొత్త ఓటరు నమోదు, అడ్రస్ మార్పు, మార్పులు చేర్పులు తో పాటు చనిపోయిన ఓటర్ల తొలగింపు వంటి ప్రక్రియలకు అనుసరించ దగు పారం నెం.6,7 మరియు 8 లలో అనుసరించాల్సిన విధి విధానాలను పూర్తి పారదర్శకతతో పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా బిఎల్ఓ రూపొందించిన ప్రక్రియను పరిశీలించారు. ఆయన వెంట నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిని జివి.సత్యవాణి, తహశీల్దార్ సిహెచ్.విజయ శ్రీ, నగర పంచాయతీ కమిషనర్ జి.లోవ రాజ్ మరియు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా ప్రక్రియను పరిశీలిస్తున్న ఎలక్ట్రోరల్ రోల్ అధికారి



పేరూరులో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

ప్రజా సంక్షేమమే సిఎం జగన్ లక్ష్యం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సిఎం జగన్ అనేక పథకాలు అమలుచేస్తున్నారని పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. అమలాపురం మండలం పేరూరు గ్రామం సచివాలయం-1 లో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సర్పంచ్ దాసరి అరుణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జగన్ ఈ రాష్ట్రానికి ఎందుకు కావాలి, ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రానికి చేయు సంక్షేమ పాలన గురించి పలువురు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి బాబు, ఉప సర్పంచ్ కుడుపూడి సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యులు, మాజీ ఎంపిటిసి సభ్యుడు దాసరి డేవిడ్, ఇఒపిఆర్‌డి మల్లికార్జున రావు, సచివాలయ కన్వీనర్లు, గహ సారదులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్విజ్‌లో కోనసీమ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -మామిడికుదురు

రాజమహేంద్ర వరం డివిజన్ స్థాయిలో జరిగిన దీరుభాయి అంబానీ క్విజ్ పోటీల్లో కోనసీమకు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు అందుకున్నారు. గురువారం వీరిని పలువురు అభినందించారు. మామిడికుదురు కి చెందిన నయినాల లితిష్ వర్ధన్, అమలాపురానికి చెందిన ఆదిత్య సాయి కుమార్ రాజమహేంద్రవరం శ్రీ చైతన్య స్కూల్ నందు 9వ తరగతి సివిల్స్ బ్యాచ్ చదువుతున్నారు. ఈనెల 6న జరిగిన క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి తూర్పు గోదావరి జిల్లా డిఇఒ ఎస్.అబ్రహం చేతులమీదుగా సైకిళ్లను బహుమతులుగా అందుకున్నారు. విజేతలను డిఇఒ అబ్రహం అభినందిస్తూ ఇటువంటి క్విజ్ పోటీలు వల్ల విద్యార్థుల్లో సామర్థ్యం బయట పడుతుందన్నారు. విద్యార్థులను స్కూలు ప్రిన్సిపల్ నవ్యశ్రీ, సివిల్స్ ఇంచార్జి అలిషా తదితరులు అభినందించారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-కాట్రేనికోన

చెయ్యేరు శ్రీనివాస స్వయం ప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు కళాశాల లో నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో ప్రతిభ కనబరిచారు.కళాశాలలో అనంతపూర్ కు చెందిన ప్రముఖ కంపెనీ స్లాప్‌కు చెందిన నిపుణుల బందం హెచ్ ఆర్ మేనేజర్ ఆనంద్ భాస్కర్ బందం పర్యటించి విద్యార్థుల ఆంగ్ల భాషా నైపుణ్యం, సాంకేతిక అంశములయందు పరిజ్ఞానాన్ని పరీక్షించింది.విశేష ప్రావిణ్యం కనబర్చిన 72 మంది విద్యార్థులకు నియామక పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన సభలో ఎంపికైన వారిని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డివిఎస్.వర్మ అభినందించారు.కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు సందీప్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి హెచ్‌వి.పరమేశ్వరావు, కళాశాల విద్యాశాఖాధిపతి ఎస్.జయ లక్ష్మి, ఐక్యుఎసి బి.రత్న రాజు, టిపిఒ బి.అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మికుల గుర్తింపునకు తనిఖీలు

ప్రజాశక్తి-అంబాజీపేట

మండలంలో వివిధ షాపులు, బేకరీలు, హోటల్స్, పెట్రోలు బంకులు, కన్స్ట్రక్షన్ బిల్డింగుల వద్ద గురువారం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ విజయ్ ప్రకాష్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. 14ఏళ్ళ లోపు పిల్లలను పనిలో పెట్టుకోకూడదని,15 నుంచి 18 లోపు వారిని ప్రమాదకరమైన పనుల్లో పెట్టుకోకూడదని, యజమానులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యాశాఖ తరపున సిఆర్ పి ఎన్.వెంకటేష్, పోలీస్ శాఖ నుంచి రమణ పాల్గొన్నారు.



అంబాజీపేట పెట్రోలు బంక్ వద్ద తనిఖీలు

నేరాలు ఘోరాలు

రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

కొవ్వూరు మండలం కాపవరం శివారు గోవర్ధనగిరి మెట్ట సమీపంలో హర్ష టీ హబ్ ఎదురుగా జాతీయ రహదారిపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు చేపట్టి రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. జంగారెడ్డిగూడెం నుంచి కాకినాడ వెళ్తున్న లారీలో రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో ఆ లారీని తనిఖీ చేయగా 12 వేల కేజీల రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని నిడదవోలు ఎంఎల్ఎస్ గొడౌన్‌కు తరలించారు. తహశీల్దార్ గొలుగూరి బాపిరాజు ఫిర్యాదు మేరకు సరుకు యజమాని తొండపు శ్రీనివాసరెడ్డి, జంగారెడ్డిగూడెం లారీ యజమాని మహంకాళి శ్రీనివాస రావులపై కేసు నమోదు చేశారు. **పెద్దాపురం** పట్టణంలోని సుబ్బయ్యపేటలోని ఒక ఇంట్లో అక్రమంగా నిల్వచేసిన 10 బస్తాల రేషన్ బియ్యాన్ని గురువారం విఆర్ఒ లీలా ప్రవీణ ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రాంత ప్రజలు సచివాలయానికి ఇచ్చిన సమాచారం మేరకు విఆర్ఒ అక్కడికి వెళ్లి పరిశీలన జరిపి రేషన్ బియ్యంగా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయమై తహశీల్దారులకు నివేదిక పంపిస్తున్నట్లు విఆర్ఒ ప్రవీణ తెలిపారు.

వేధిస్తున్న భర్తపై కేసు నమోదు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

అదనపు కట్నం తేవాలంటూ తరచూ భార్యని వేధిస్తున్న భర్తపై పోలీసులు కేసు నమోదు చేశారు. ర్యాలి గ్రామానికి చెందిన జగత పద్మనాగమణిసాయికుమారికి అదే గ్రామానికి చెందిన జగతరాంబాబుతో 2019లో వివాహమైంది. వివాహ సమయంలో కట్నకానుకలతో పాటు, ఇతర లాంఛనాలు పెట్టి కాపురానికి పంపించారు. వీరి కాపురం కొన్నాళ్లు సజావుగానే సాగింది. వీరికి పాప, బాబు ఉన్నారు. ఇటీవల కాలంలో అదనపు కట్నం తేవాలంటూ అత్త, భర్త రాంబాబు ఆమెను వేధిస్తున్నారు. భర్త రాంబాబు రోజూ తాగొచ్చి భార్య పద్మను వేధిస్తున్నాడు. వేధింపులు తట్టుకోలేక ఆమె గురువారం పోలీసులను ఆశ్రయించింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ బి.కిరణ్‌కుమార్ తెలిపారు

సారా కేసులో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి-ఏలేశ్వరం

వివిధ గ్రామాల్లో ఎస్ఇబి అధికారులు గురువారం దాడులు నిర్వహించి 30 లీటర్ల స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. సిఐ పి.అశోక్ మాట్లాడుతూ ప్రత్తిపాడు మండలం బౌరువాకలో బెల్లపు ఊటను ధ్వంసం చేసి ఐదు లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఒమ్మంగిలో ఐదు లీటర్ల సారాతో వ్యక్తిని, తామరాడలో 10 లీటర్ల సారాతో మరో వ్యక్తిని, గోనేడలో 10 లీటర్ల సారాతో మరో వ్యక్తిని అరెస్టు చేసి కోర్టుకు తరలించామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఇబి ఎస్ఐ బి.శ్రీనివాసరావు, డిటిఎఫ్ ఇన్‌స్పెక్టర్ బి.వెంకటేశ్వరరావు, సిబ్బంది కృష్ణార్జున, వెంకన్నదొర, దొరబాబు, వెంకటేశ్వరరావు, వీరభద్రరావు, రాజు, రాంబాబు ఉన్నారు.

అదుపుతప్పి కారు బోల్తా

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని రామవరం వద్ద గురువారం హైవేపై కారు అదుపుతప్పి బోల్తా కొట్టింది. హైవే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒంగోలుకు చెందిన ఐదుగురు మహిళలు కారులో విశాఖపట్నం వెళ్తున్నారు. రామవరం వద్దకు వచ్చేసరికి హైవే పక్కన ఉన్న డ్రెయినేజీ గట్టును ఢీ కొట్టి బోల్తా కొట్టిందిగీ. కారులో ఉన్న మహిళలు చిన్న, చిన్న గాయాలతో బయటపడ్డారు. వీరిని ప్రయివేటు బస్సులో విశాఖకు పంపేశారు.

సర్వేయర్ రాతపరీక్ష ఫలితాల విడుదల

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి డైరెక్టరేట్ ఆఫ్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖలో ఫీల్డ్ సర్వేయర్ పోస్టులకు సంబంధించి ఈ నెల 3న జరిగిన రాతపరీక్ష ఫలితాలను వ్యవసాయశాఖ కార్యదర్శి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎల్.కుమార్ విడుదల చేశారు. యానాం నుంచి పేరాబత్తుల వీరబాబు, శుభశ్రీ, డొక్కాడి సోమశేఖర్, పోతుల రవిదీప్, గిడ్డి రామకష్ణ, కొల్లు రంజిత్ కుమార్, చిర్రావూరి వంశీవర్మ, పేరాబత్తుల నాగభూషణం ఎంపికయ్యారు.

సైన్స్ కాంగ్రెస్‌లో నవోదయ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - యానాం

యానాం నవోదయ విద్యాలయ విద్యార్థులు సైన్స్ కాంగ్రెస్‌లో ప్రతిభ కనబరిచి రెండు బహుమతులను గెలుచుకున్నారని ప్రిన్సిపల్ టివిఎస్.ప్రకాష్ రావు తెలిపారు. హైదరాబాదులో ఈ నెల 1, 2 తేదీల్లో జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీల్లో చెద పురుగులు నివారణకు సహజ సిద్ధమైన వనరులను ఉపయోగిస్తూ మాస్టర్ మేడ శివాజీ చేసిన రీసెర్చ్ బేస్డ్ ప్రాజెక్ట్‌కు ప్రథమ స్థానం లభించిందన్నారు. వివిధ రీజియన్లలో 32 మందిని సెలెక్ట్ చేసి జాతీయ స్థాయి చిల్డ్రన్స్ కాంగ్రెస్కు పంపుతామన్నారు. విద్యార్థులకు సహకరించిన సాంబశివ రావు, లక్ష్మయ్య, పైడి రాజు, రాహుల్ ద్వివేదీని ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాల్ స్టాఫ్ అభినందించారు.

నీట మునిగిన ఇళ్ల స్థలాల పరిశీలన

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు నీట మునిగిన నేపథ్యంలో టిడిపి ప్రత్తిపాడు ఇన్చార్జ్ వరుపుల సత్యప్రభ టిడిపి, జనసేన కార్యకర్తలతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు చాలా చోట్ల నిరుపయోగంగా మారాయన్నారు. తగు విచారణ జరిపించి ఇళ్ల నిర్మాణాలకు అనువైన ప్రాంతంలో స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వరి పంటలు నీట మునిగి తీవ్రంగా నష్టపోయిన పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పంట నష్టపోయిన రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బస ప్రసాద్, మైరాల కనకారావు, బొదిరెడ్డి గోపి, ఎండగుండి నాగబాబు, వైభోగుల సుబ్బారావు, టిడిపి జనసేన కార్యకర్తలు నాయకులు ఉన్నారు.

అలంకారప్రాయంగా బస్టాండ్

- పార్కింగ్ స్థలంగా మారిన వైనం
- ప్రజాధనం వృథా, పట్టించుకోని పాలకులు, అధికారులు

ప్రజాశక్తి-మండపేట

స్థానిక ఏడిద రోడ్డులోని ఎపియస్ ఆర్‌టిసి వేగుళ్ళ సూర్యరావు బస్ స్టేషన్ అలంకారప్రాయంగా మారింది. పట్టణంలోని మెయిన్ రోడ్డులోని బస్టాండు ఇరుకుగా ఉండటం, బస్సులు తిరిగే సమయంలో తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో సమస్య పరిష్కారానికి ఏడిద రోడ్డులో రెండు ఎకరాల విస్తీర్ణంలో సుమారు రూ. 20 లక్షల వ్యయంతో బస్టాండు నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టారు. 1999 సంవత్సరంలో అప్పటి సిఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. నాలుగు ప్లాట్‌ఫాంలు, ప్రతి ప్లాట్‌ఫాంపై బస్సుల వివరాల తెలిపే బోర్డులు, బస్సుల సమాచారం తెలిపే విధంగా నిర్మించిన ఈ భవనాన్ని 2005 సంవత్సరంలో అప్పటి సిఎం, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించారు. మొదట్లో కొద్ది రోజులు బస్సులు నడిపినా ప్రయాణికులు అంతగా రాకపోవడంతో ఆశించినంతగా ఫలితం లేకపోవడంతో బస్సులను ఇక్కడికి రాకుండా నిలిపివేశారు. దీంతో నాటి నుండి నేటి వరకు ఈ బస్టాండ్ నిరూపయోగంగా మారిడంతో ప్రయివేట్ వ్యక్తుల సమావేశాలు, వాహనాల పార్కింగ్ స్థలం, మందుబాబులకు అడ్డాగా మారింది. పట్టణంలో అతి పెద్ద సెంటర్, అయిన కలవపువ్వు సెంటర్‌లోని ఏడిద రోడ్డు జంక్షన్‌లో ప్రయాణికులు బస్సుల కోసం నిరీక్షిస్తుంటారు. అయితే ఇక్కడ నిలువ నీడ లేకపోవడంతో ప్రయాణికులు ఎండకు, వానకు ఇబ్బందులుపడుతున్నారు. ఇది ఇలా ఉండగా రాజమహేంద్రవరం నుంచి వయా మండపేట మీదుగా రామచంద్రపురం, కోటిపల్లి వేళ్లే బస్సులు షెల్టర్ వరకు వస్తాయి. దీంతో అక్కడ నుంచి కలవపువ్వు సెంటర్, ఏడిద రోడ్డులోని కళాశాల, మున్సిపల్ కార్యాలయలం తదితర వాటిని చేరుకునేందుకు ప్రజలు ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోంది.

నిరూపయోగంగా ఉన్న ఏడిద రోడ్డులోని బస్ స్టేషన్

కలువపువ్వు సెంటర్లో బస్సులకోసంవేచియున్న ప్రయాణికులు

ఈ నేపథ్యంలో కలువపువ్వు సెంటర్‌కు కాస్త వేటు దూరంలో ఉన్న బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకువచ్చినట్లయితే అందరికి అందుబాటులో ఉంటుందని ప్రయాణికులు అంటున్నారు.

ఏడిద మీదుగా బస్సులు నడపాలి

రామచంద్రపురం నుంచి రాజమహేంద్రవరం వెళ్లే బస్సుల్లో కొన్ని బస్సులు ఏడిద, దుళ్ల వయా కడియం మీదుగా రాజమహేంద్రవరానికి బస్సులు నడపాలని దీంతో మెయిన్ రోడ్డులోని బస్‌స్టేషన్ నుంచి కలువపువ్వు సెంటర్‌కు వెళ్లేందుకు ఆటోలను ఆశ్రయించాల్సిన పనిలేకుండా ఉంటుందని ప్రజలు, ప్రయాణికులు చెబుతున్నారు.

ఉన్నాతాధికారుల అనుమతితో బస్సులు

మండపేట నుంచి ఏడిద, దుళ్ళ మీదుగా రాజమహేంద్రవరం ఆర్‌టిసి బస్సులు నడిపేందుకు ఉన్నాతాధికారులు అనుమతి ఇవ్వాల్సి ఉందన్నారు. ఏడిద రోడ్డులో బస్‌స్టాండ్ నుంచి బైపాస్ రోడ్డు మీదుగా రాజమహేంద్రవరానికి నాలుగు బస్సులు వెళుతున్నా యన్నారు.

-కె.వెంకటేశ్వర్లు, డిపో మేనేజర్, రామచంద్రపురం

బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకురావాలి

స్థానిక ఏడిద రోడ్డులో ఉన్న బస్‌స్టేషన్‌ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకువస్తేనే ప్రయాణికులకు మేలు కలుగుతుంది. రామ చంద్రపురం నుంచి రాజమహేంద్రవరం వెళ్ళే అన్ని బస్సులు కలువ పువ్వు జంక్షన్ మీదుగా బస్‌స్టాండ్ నుంచి వెళ్ళేవిధంగా చర్యలు చేపట్టాలి.

-కోనసత్యనారాయణ, బిసి సంఘనేత, మండపేట

కలువపువ్వు జంక్షన్‌కు రాని బస్సులు

రాజమహేంద్ర వరం నుంచి మండపేట మీదుగా రామ చంద్రపురం వెళ్లే బస్సులు మండపేట బస్‌షెల్టర్ వరుకే వస్తున్నాయి. దీంతో అక్కడ బస్సు దిగి ప్రతి రోజు నడుచుకుంటు కలువ పువ్వు సెంటర్‌కు వెళుతుంటాను. నడవ లేని చిన్నారులు,వృద్ధులు కోసం ఆటోలను ఆశ్రయిస్తున్నారు.

-సిహెచ్.వరలక్ష్మి, ప్రైవేట్ ఉద్యోగిని, ఇప్పనపాడు

క్విజ్‌తో విద్యార్థుల నైపుణ్యాల పెంపు

జిల్లా కలెక్టరు హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

విద్యార్థుల్లో నైపుణ్యాలను మెరుగు పరచేందుకు క్విజ్ పోటీలు దోహ దపడతాయని జిల్లా కలెక్టరు హిమాన్షు శుక్లా పేర్కొ న్నారు. గురువారం స్థానిక సత్యనారాయణ గార్డెన్స్ లో రిలయన్స్ ధీరూభాయి అంబానీ సంస్థ ఆధ్వర్యంలో 8, 9,10 తరగతుల విద్యార్థులకు నిర్వ హించిన జిల్లాస్థాయి క్విజ్ పోటీలను జిల్లా కలెక్టరు హిమాన్షు శుక్లా ప్రారంభించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ 2010 నుంచి రిలయన్స్ సంస్థ వ్యవస్థాపకులు ధీరూభాయి అంబానీ పుట్టినరోజు పురస్కరించుకుని క్విజ్ పోటీలు నిర్వహించడం అభి నందనీయమన్నారు. ధీరూ భాయి అంబానీ చిత్రపటం వద్ద జిల్లా కలెక్టర్ సిఎస్‌ఆర్ వాడ్ సుబ్రహ్మణ్యం జ్యోతిప్రజ్వలన చేసి, చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటిం చారు. జిల్లాకు సంబంధించి రిలయన్స్ క్విజ్ పోటీలలో భాగంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా బహుమ తులు అందజేశామని సి ఎస్ ఆర్ హెడ్ పి సుబ్రహ్మణ్యం తెలిపారు. సంస్థ వ్యవస్థాపక చైర్మన్ ధీరూభాయి అంబానీ జయంతిని పురస్కరించు కొని ప్రతి ఏడాది ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రథమ బహుమతిగా జెడ్‌పి హై స్కూల్ వీరవల్లి పాలెం చెందిన ఎస్.చిరంజీవి, కె.మౌనికలకు ఒక్కొక్కరికి రూ.40 వేల విలువ గల రెండు లాప్ ట్యాప్లను అందజేశారు. ద్వితీయ బహుమతిగా వేదిరేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కె.సాత్విక్, ఆర్ వర్షితలకు ఒక్కొక్కరికి రూ.20 వేల విలువ గల రెండు ట్యాబ్ లను అందజేశారు.తతీయ బహుమతిగా వివిధ ప్రభుత్వం, ప్రయివేట్ పాఠశాలల నుంచి విజేతులగా నిలిచిన 14 మంది విద్యార్థినీ,విద్యార్థులకు రూ. 7వేల విలువ గల సైకిళ్ళను విద్యార్థులకు అందజేశారు. లక్కీ డిప్ ద్వారా మూడు పాఠశాలలు ఎంపిక చేసి స్పోర్ట్స్ కిట్స్ బహుకరించారు..క్విజ్ పోటీల లో110 పాఠశాలలకు చెందిన 600 మంది విద్యార్థులు పాల్గొన్నారని వీరందరికీ పరీక్ష అట్టలు, ధ్రువపత్రాలు అందజేయడంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పోటీలో పాల్గొ నేందుకు వచ్చిన విద్యార్థులకు రాను,పోను బస్ ఛార్జీలు అందజేశారు. కార్యక్ర మంలో, రిలయన్స్ సంస్థ ప్రతి నిధులు హెచ్‌ఆర్‌హెడ్ వి.శ్రీనివాసరావు, క్విజ్ మాస్టర్ కమాండెంట్ శ్రీనివాసు, షరీఫ్ రిలయన్స్ సంస్థ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

క్రీడాకారులను ప్రోత్సహించేందుకే 'ఆడుదాం ఆంధ్రా'

ప్రజాశక్తి-మండపేట

ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ప్రభుత్వం ఆడదాం ఆంధ్రా కార్యక్రమం నిర్వహిస్తోందని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రీడాకారులకు ఎంపిపి ఉండమట్ల వాసు, మండపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సిరిపురపు శ్రీనివాస్, ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారి ఒ.రామకష్ణ, మండల అభివద్ధి అధికారి ఐదం రాజులతో కలిసి క్రీడా పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దఢత్వానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. కబడ్డీ, కోకో, వాలీబాల్, క్రికెట్, తదితర క్రీడా పోటీలు ముందుగా సచివాలయ స్థాయిలోనూ అనంతరం మండల, నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహించి బహు మతులు, సర్టిఫికెట్లు అందజేస్తామ న్నారు.కార్యక్రమంలో అర్తమూరు సర్పంచ్ గొలుగూరి అన్నపూర్ణ, ఎంపిటిసి సభ్యుడు దేవి ప్రసాద్ నాయుడు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

ఆత్రేయపురం ఈ నెల 15 నుండి గ్రామాలలో జరిగే ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలకు సంబంధించి గురువారం సర్పంచ్ మరియు కార్యదర్శులకు ఎంపిపి కుండా అన్నపూర్ణ, ఎంపిడిఒ నాతి బుజ్జి, ఆప్కా ఛైర్మన్ కప్పల శ్రీధర్ చేతుల మీదుగా స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం కుల గణనపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశంలో కంప్యూటర్ స్క్రీన్ పై కులగణన చేపట్టి విధానాన్ని కార్యదర్శులు మరియు సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముదునూరు రామరాజు, మండల వ్యవసాయసలహా కమిటీ ఛైర్మన్, కనుమూరు శ్రీనివాసరాజు, సర్పంచులు ప్రసాద్‌రాజు, గంటి భారతి, జుజ్జువరపు శ్యామల, మండల విస్తరణ అధికారి శ్రీనివాస్, పరిపాలన అధికారి టీవీ సురేందర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు

తుపాను బాధితులకు అన్నదానం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

సూర్యారావు పేట మత్స్యకార ప్రాతంలో వారం రోజులుగా తుపానుతో జీవన భృతి కోల్పోయిన వారికి కటకంశెట్టి ప్రభాకర్ తన ఫౌండేషన్ ద్వారా అన్నదానం చేశారు. 123 రోజులుగా నిర్వహిస్తున్న అన్న క్యాంటిన్‌తో స్థానిక లైట్ హౌస్ వద్ద 300 మంది మత్స్యకారులకు భోజనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్ నిర్వాపకులు మాట్లాడుతూ టిడిపి యువనేత నారా లోకేష్ తుపాను ప్రభావిత బాధితులను ఆదుకోవాలనే పిలుపు మేరకు తమ కటకంశెట్టి ఫౌండేషన్ తరుపున అన్నదానం చేశామని తెలిపారు.

DIRECTORATE OF SCHOOL EDUCATION
MIDDAY MEAL SCHEME
1511/DD/MDM/E-Tender/2023-24 Puducherry, the 7th December 2023.
PROCUREMENT OF MILLETS COOKIES AND MILLETS CHIKKIES
Directorate of School Education, Government of Puducherry, Invites e-tender in two bid system (Technical Bid and Financial Bid) for supply of Millets cookies and Millets Chikkies for provision of evening Millets snacks Scheme in Puducherry, Karaikal, Mahe and Yanam regions. Last date is 18-12-2023. For details visit https://schooledn.py.gov.in & https://pudutenders.gov.in
Sd/- (P.PRIYTARSHNY)
No. 494/DIP/Ad(Press)/2023-24 Director of School Education

ఇంటింటికీ తాగునీటి సరఫరా

ప్రజాశక్తి - పెద్దాపురం

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ కుళాయి ఏర్పాటు చేసి ప్రజలందరికీ సమృద్ధిగా తాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. చదలాడ గ్రామంలో జలజీవన్ మిషన్ నిధులు రూ.23 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న మంచినీటి పథకానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం సర్పంచ్ ఒబిలి శెట్టి అబ్బాయి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి కంటే వీర రాఘవరావు, గోపు మురళి, వినుకొండ వీర విష్ణు చక్రం, కాశీ విశ్వనాథం, ఆనంద్, గణేష్, రాజబాబు, తుమ్మల అచ్యుతరామయ్య, సుందర్‌రెడ్డి రాజు, లక్కాకుల కృష్ణ, వెంకన్న బాబు, వేమన దత్తుడు తదితరులు పాల్గొన్నారు.

దుర్వాసనతో ప్రజల ఇబ్బందులు

ప్రజాశక్తి - పెద్దాపురం

వర్షం కురిసినప్పుడల్లా స్థానిక పాల అప్పారావు సెంటర్ నుంచి ప్లీడర్ల వీధి మీదుగా దర్గా సెంటర్ వరకు మురుగు వాసనతో దుర్వాసన కొడుతోంది. సినిమా సెంటర్ నుంచి దర్గా సెంటర్ మీదుగా కోట ముందు చెరువులో కలిసే మురుగు నీటి, వర్షం నీటి ప్రవాహ డ్రైన్ అనేకచోట్ల ఆక్రమణలకు గురి కావడంతో మురుగునీరు ప్రవహించే దారి లేక పూడుకు పోతోంది. వర్షాలు కురిసినప్పుడు డ్రైన్లలో పేరుకుపోయిన మురుగు వర్షపు నీటిలో కలిసి ఈ ప్రాంతంలో రహదారి నిండా పేరుకు పోయి దుర్వాసన వెదజల్లుతుంది. ఐదేళ్లుగా ప్రజలు ఈ దుర్వాసనతో అవస్థలు పడుతున్నారు. దీనికి తోడు వర్షాలు కురిసినప్పుడు వర్షపు నీరు డ్రైన్లలో ప్రవహించే దారి లేక వారం రోజులపాటు సత్రం వీధికి వెళ్లే పాల అప్పారావు సెంటర్లో నీటి మడుగుగా మారిపోవడంతో రహదారిలో రాకపోకలు ఆగిపోతున్నాయి.

కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ
ఆర్.ఆర్.నగర్, ఎన్.ఎఫ్.సి.ఎల్. రోడ్, కాకినాడ
పబ్లిక్ నోటీసు
సి.నెం. 953/2022/కావుడా, తేది: 08-12-2023
ఇండస్ట్రియల్ ల్యాండ్ వినియోగము నుండి రెసిడెన్షియల్ వినియోగానికి భూమి వినియోగాన్ని మార్పు చేయుటకై అభ్యంతరాలు / సూచనలు కోరుట
పెద్దాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఈ క్రింది తెల్పిన హద్దులలో ఉన్న సర్వే నెం. 188/5, 188/6ఎ ఈ క్రింది హద్దుల మధ్య ఉన్న స్థల విస్తీర్ణము ఎ. 7-00 సెంట్లు మరియు 28,328 చ॥మీటర్‌లు పెద్దాపురం మున్సిపాలిటీ ఆమోదిత మాస్టర్ ప్లాన్ జి.ఓ.యం.ఎస్. నెం. 284, యమ్.ఎ.&యు.డి. తేది. 23-05-2003 ప్రకారము ఇండస్ట్రియల్ వినియోగము నుండి రెసిడెన్షియల్ వినియోగానికి భూమి వినియోగాన్ని మార్పు చేయుటకు కొరకు ముసాయిదా నోటీసు జారీ చేయుటకు ప్రభుత్వము వారు సూచనలు జారీ చేసియున్నారు. దీనికి సంబంధించిన జి.టి.పి. నెం. 02/2023/కావుడా, పెద్దాపురం మున్సిపాలిటీ కార్యాలయము నందు పరిశీలన కొరకు లభ్యముగా గలదని, పైన తెలిపిన వినియోగము మార్పు చేయుటపై ఏవిధమైన అభ్యంతరములు / సూచనలు ఉన్న యెడల ఈ ప్రకటన తేది నుండి 15 దినములలోపున స్పెషల్ చీఫ్ సెక్రటరీ టూ గవర్నమెంటు, వెలగపూడి, అమరావతి గారికి తెలియజేయవలసినదిగా కోరడమైనది.
పడమర: ప్రస్తుతం 83-0 నుండి 91-0 అడుగుల వెడల్పు గల మాస్టర్ ప్లాను రోడ్డు పెద్దాపురం మున్సిపాలిటీ నుండి కట్టమూరు గ్రామం (పెద్దాపురం మాస్టర్ ప్లాను ప్రకారం 100-0 అడుగుల వెడల్పు గల రోడ్డుగా ప్రతిపాదించినారు.
ఉత్తరము: ప్రస్తుతం 25-0 నుండి 33-0 అడుగుల వెడల్పు గల పుంత రోడ్డును గుడా డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాను ప్రకారం 60-0 అడుగుల వెడల్పు గల రోడ్డుగా ప్రతిపాదించినారు.
తూర్పు: వెదుల వారి భూమి.
దక్షిణం: గొల్లాబత్తుల వారి భూమి, సదరు భూమికి ఆనుకుని ప్రస్తుతము అప్రూవ్డ్ లే-అవుట్ నెం. 1/2017/1062/GUDA/DPMS ఉన్నవి.
సం/- కె.సుబ్బారావు
వైస్ ఛైర్మన్, కావుడా- కాకినాడ

చిన్నారి వైద్యానికి సాయం చేయాలని వినతి

ప్రజాశక్తి-ఆలమూరు

చిన్నారి వైద్యానికి దాతలు సహకరించాలని ఆ చిన్నారి తల్లిదండ్రులు కోరారు. వివరాలు ఇవి. చొప్పెల్ల గ్రామ నౌకర్ (గ్రామ రెవెన్యూ అసిస్టెంట్) గా పనిచేస్తున్న రొక్కల దొరబాబుకు మూడు నెలల బాబు ఉన్నాడు. కానీ బాబు కడుపులో పేగుకు రంధ్రం ఉండడం వల్ల అనారోగ్యం ఏర్పడి అత్యవసర ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారు. అలాగే ఆపరేషన్ కు సుమారు రూ.4 లక్షల రూపాయలు వరకు ఖర్చు అవుతుందన్నారు. పేద కుటుంబానికి చెందిన దొరబాబు విఆర్ఎగా చేస్తున్న చిన్న ఉద్యోగం మినహా ఎటువంటి ఆదారం లేదు. చిన్నారి ఆపరేషన్ కావడంతో దాతల సాయం కోరుతున్నాడు. తన ఫోన్ పే నెంబర్ : 8919622911 కి సాయం చేయాలని కోరుతున్నారు.

ఆసుపత్రిలో బాబుతో తల్లిదండ్రులు

ప్రకటన
మహారాజశ్రీ కాకినాడ 1వ అదను జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
E.P. No. 4/2023
O.S. No. 292/2022
Between:
Morampudi Seetharamayya @ Ramesh ...DHr
And
Marni Satyaveni ...JDr
సదరు పై నెంబరు గ్రంధమున ఈ దిగువ నుదహించిన షెడ్యూలు ఆస్తికి ది. 21-12-2023 ఉదయం 10.30 గం॥లకు వేలపు యుస్తిహారు వగైరాలకు లోబడి మహారాజశ్రీ పై కోర్టు వారి ఎదుట వేలం పాట నిర్వహించబడును. కావున లోకులెల్లరు సదరు వేలం పాట నందు పాల్గొనవచ్చును. ఇతర వివరములకు DHr అడ్వకేట్ ఆఫీసు నందు సంప్రదించవచ్చును.
షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబు-రిజిష్ట్రీ, జి.మేడపాడు గ్రామపంచాయతి, సర్వే నెం. 463/3, య. 0-45 సెంట్లు వ్యవసాయ భూమికి హద్దులు.
తూర్పు: ప్రత్తిపాటి లలితకుమారి గారి భూమి. పడమర: పుంత. దక్షిణం: కడియం శ్రీనివాసరావు గారి భూమి. ఉత్తరం: గుమ్మళ్ళ వెంకట్రావు గారి భూమి. సమస్త ఈజిమెంటు హక్కులతో.
పిటీషనరు/ DHr విలువ: రూ. 8,00,000/-
అమీనా విలువ: రూ. 20,00,000/-
JDr విలువ: NIL
N.S.R.N.CHOWDARY
Advocate & Notary
కాకినాడ Kakinada
ది. 13-11-23 Cell: 9848222565

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
E.P. No. 33/2023 in
O.S. No. 750/2011
Between:
Ganisetti Vijaya Veera Venkata Srya Satyanarayana @ Chantibabu ...Plaintiff
AND
Eeda @ Veedhi Kanaka Durga Prasad (died) & Others
2. Veedhi Visalakshi, W/o. late Kanaka Durga Prasad, Hindu, aged 54 years, House wife, D.No. 23-18-167, 3rd Street, Lalithanagar, Ward No.12, Rajahmundry.
3. Veedhi Sudhakar, S/o. late Kanaka Durga Prasad, Hindu, aged 34 years, D.No. 23-18-167, 3rd Street, Lalitha Nagar, Ward No.12, Rajahmundry.
4. Veedhi Jitendra, S/o. late Kanaka Durga Prasad, Hindu, aged 32 years, D.No. 23-18-167, 3rd Street, Lalitha Nagar, Ward No. 12, Rajahmundry.
...2, 3, 4 Respondents
పై నెంబరు పిటిషన్‌లో 2, 3, 4 రెస్పాండెంట్స్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 18-12-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి బి.శ్రీనివాస్
08-12-2023 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 86/2023, I.A. 88/2023
I.A. 89/2023, I.A. 2/2020
O.S. 117/2018
Between:
పిటీషనరు (వాది): దేగల అబ్బులు
Vs
రెస్పాండెంట్లు (ప్రతివాదులు):
1) దేగల లాజర్ (died0
2) తిరుమలరెడ్డి కృపమ్మ
3) దేగల కుమారి
4) వడ్లమూడి నాగేశ్వరరావు (died)
5) దేగల లక్ష్మి
6) వడ్లమూడి బుజ్జమ్మ
7) వడ్లమూడి సన్యాసిరావు
8) వడ్లమూడి కుసుమ
To: రెస్పాండెంట్లు
R-6: వడ్లమూడి బుజ్జమ్మ, W/o. లేటు నాగేశ్వరరావు, డో.నెం. 14-9-12, H/o. మాసా అప్పారావు 1వ వార్డు, శ్రీరామ కాలనీ, సా॥ కొవ్వూరు, కొవ్వూరు మండలం.
R-7: వడ్లమూడి సన్యాసిరావు, S/o. లేటు నాగేశ్వరరావు, డో.నెం. 14-9-12, H/o. మాసా అప్పారావు 1వ వార్డు, శ్రీరామ కాలనీ, సా॥ కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.
R-8: వడ్లమూడి కుసుమ, D/o. లేటు నాగేశ్వరరావు, డో.నెం. 14-9-12, H/o. మాసా అప్పారావు 1వ వార్డు, శ్రీరామ కాలనీ, సా॥ కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.
పై నెంబరు IA's Sec 5, abatement LRs పిటిషన్నులో 4వ రెస్పాండెంటు చనిపోయినందున 6, 7, 8వ రెస్పాండెంట్లు అయిన మిమ్మల్ని వారసులుగా చేర్చమని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్నులో 6, 7, 8వ రెస్పాండెంట్లుకు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ తీసుకొనకుండా Avoid చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ పేపరు ప్రకటన ఇవ్వబడినది. కాబట్టి ది. 08-12-2023వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లు లగాయితు మీరు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును. యిందుమూలముగా తెలియజేయడమైనది.
A.VENKATA RAO
కొవ్వూరు Advocate, Kovvur
ది.01-12-23 Cell: 9440425623

ప్రకటన
In the Court of the Principal Junior Civil Judge, Tanuku
I.A. 1548/2022 in O.S. 261/2015
Between:
Petitioners/ Plaintiffs:
Yandapalli Satya Tulasi Dhana Lakshmi & Another
Respondents/ Defendants:
Kola Ramulu & Others
Respondent No.3:
Kola Rama Krishna, S/o. Ramulu, Thatched Shed, Near Panchayat Office, Karanam gari Street, Nadupalli - 534475.
పై నెంబర్ గ్రంధములో Petitioner, Plaint, Decree, Judgement లో Schedule Amendment నిమిత్తం పిటిషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు నోటీసు ఆర్డరు వేయగా మీరు రెస్పాండెంట్ నెం.3 నోటీసు తీసుకొనకుండా Evade చేయుచున్నందున ప్రకటన వేసిన లగాయితు 30 రోజులలోగా పై కోర్టు వారి యెదుట హాజరై Vakalat దాఖలు చేయవలెను. లేని యెడల పరోక్షమందు తీర్మానించబడును.
As per Decree:
Penugonda with in the Sub Registrar of Penugonda.
To be Amended:
Nadupalli with in the sub Registrar of Nidadavolu.
Tanuku D.RADHA
Dt:07-12-23 Advocate, Tanuku

ప్రకటన
మహారాజశ్రీ తణుకు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 44/2019 in
O.S. No. 537/2006
Between:
DHR/ వాది:
శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానం, కానూరు తరుపున కార్యనిర్వహణాధికారి
మరియు
JDR/ ప్రతివాది: కోపెల్ల దుర్గారావు
JDR: Kopella Durga Rao, S/o. Satyanarayana, Kanuru, Peravali Mandal, E.G.Dist., A.P. 534 329.
పై నెంబరు వారంటు గ్రంధమునందు శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ అమలు జరగని కారణముగా Substitute of Service ద్వారా అనగా పేపరు ప్రకటన ద్వారా నోటీసులు శ్రీ కోర్టు వారు ఆర్డర్ వేసినారు. కావున ఈ ప్రకటన తేదీ నుండి 30 రోజులలోగా కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.
//By Order//
కొండూరి అనంత పద్మనాభం
ఇందుకూరి వెంకట నరసింహరాజు
వాది తరపు న్యాయవాదులు
ది.01-12-23 తణుకు, సెల్: 948193227

దావా ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మరియు జుడీషియల్ ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేట్ వారి కోర్టులో, పెద్దాపురం
I.A. 59/2023, O.S. No. 37/2023
బిట్వీన్:
బోకా మణికంట -వాది
అండ్
భీమవరపు చంటిబాబు -ప్రతివాది
ప్రతివాది అడ్రసు: భీమవరపు చంటిబాబు, S/o. మంగియ్య అనే పెద మంగియ్య, వయస్సు 62 సం॥లు, డో.నెం. 1-57, రామవరం గ్రామం, జగ్గంపేట మండలం, కాకినాడ డిస్ట్రిక్ట్.
పై నెంబరు దావాలో మీపై కోర్టులో దావా పరిహారం నిమిత్తం వాదిగారు దావా దాఖలు చేసినారు. సదరు దావాలో ప్రతివాది అయిన భీమవరపు చంటిబాబు, S/o. మంగియ్య అనే పెదమంగియ్య అనే మీకు కోర్టు సమనులు ఎన్నిమార్లు పంపినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున పై దావా కోర్టులో ది. 03-01-2024 వాయిదా అయి ఉన్నది. కావున మీరు శ్రీ కోర్టు వారి ఎదుట ది. 03-01-2024వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు హాజరు అయి పై దావాలో మీకు ఉన్న ఆక్షేపణలు తెలియజేవలసినదిగా కోరుచున్నాము. లేనిచో దావా మరియు పిటిషన్లు మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.
వందే విజయ రాజ్‌కుమార్
వాది/పిటిషనర్ తరపున అడ్వకేట్
గణపతినగర్, సామర్లకోట
సెల్: 8555051549

పడిపోయినవి
కాకినాడ జిల్లా, కాకినాడ పట్టణం, నాగమల్లి తోట జంక్షన్, నియర్ లైఫ్ లైన్ హాస్పటల్, డో.నెం. 70-2-148/9 కాపురస్తులు రేవు ధన్‌రాజ్ పాల్ గారి కుమారుడు రేవు ప్రసాద్‌బాబు గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై మీ యావన్మందికి తెలియజేయునది ఏమనగా,
నా క్లయింటు రేవు ప్రసాద్‌బాబు ది. 06-11-2023న కాకినాడ సినిమా రోడ్‌లో గల ట్రాఫిక్ పోలీసు స్టేషన్ 1 లో డ్యూటీకి అటెండ్ అయ్యి, నా క్లయింటుకు జగన్నాధపురం, మున్సిబ్ గారు జంక్షన్ వద్ద ట్రాఫిక్ డ్యూటీ వేయగా, నా క్లయింటు తన టూ వీలర్ పెట్రోల్ ట్యాంక్ పైన కవర్లో చిన్న నల్ల బ్యాగ్‌లో కాకినాడ తిమ్మాపురం బ్రాంచ్ స్టేట్ బ్యాంక్ గల రెండు చెక్ బుక్కు, బ్యాంకు పాస్ బుక్, ఎ.టి.ఎం. కార్డ్, H.D.F.C., బ్యాంక్ పాస్ బుక్, ఆధార్ కార్డ్ పెట్టుకొని వెళ్ళినారు. జగన్నాధపురం మున్సిబ్ గారు జంక్షన్ వద్ద డ్యూటీలో సుమారు గంటన్నర తరవాత బండి కవర్‌లో చూసుకొనగా పెట్టిన చిన్న నల్ల బ్యాగ్ లేదు. తరువాత ఎంత వెదికినా దొరకలేదు. సదరు చెక్ బుక్‌లకు సంబంధించిన ఎకౌంటు నంబర్ 10357924002, సుమారు ఈ రెండు చెక్ బుక్‌ల్లో 12 చెక్కు ఉంటాయి.
కావున పైన తెలిపిన చెక్ బుక్కు, బ్యాంకు పాస్‌బుక్, ఎటిఎం కార్డ్, ఆధార్ కార్డ్ ఉన్న చిన్న నల్ల బ్యాగ్ ఎవరికైనా దొరికిన ఎడల వారు ఈక్రింది ఫోన్ నెంబర్లకు తెలియజేయవలెను. అట్లు చేసిన యెడల తగిన పారితోషకం ఇవ్వబడును.
వందే విజయ్ రాజ్‌కుమార్, అడ్వకేట్
డో.నెం. 18-8-23/1, కో-ఎక్సెల్ ఆఫీస్ వెనుక
గణపతినగర్, సామర్లకోట-533440
సెల్: 8555051549